



# ఆపద్బాంధవుడు..

- పాత్రికేయ కుటుంబాలకు అండగా శీనన్న
- ఘనంగా టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు కల్లోజి జన్మదిన వేడుకలు
- పలు అనాధాశ్రమాల్లో అన్నదానం.. పండ్లు, నిత్యావసర సరుకులు పంపిణీ

**శామ్, మార్చి20(కెరటం ప్రతినిధి)**

పాత్రికేయ కుటుంబాలు ఎవరికి ఆపద వచ్చినా సకాలంలో స్పందించి సహాయ సహకారాలు అందించడంలో మంచి మనసున్న వ్యక్తి కల్లోజి శ్రీనివాస్ అని పలువురు సీనియర్ పాత్రికేయులు అన్నారు. సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో టియుడబ్ల్యూజే(టీజేఎఫ్) జిల్లా అధ్యక్షులు కల్లోజు శ్రీనివాస్ జన్మదిన వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా టియుడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ షఫీ, టెంజు అధ్యక్ష కార్యదర్శులు వట్టికొండ రవి, చింతల నరసింహా రావులు మాట్లాడారు. ఒకవైపు పాత్రికేయుడుగా పని చేస్తూ మరోవైపు పాత్రికేయుల సంక్షేమం కోసం టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో ఎంతో కృషి చేస్తున్న కల్లోజి శ్రీనివాస్ సేవలు చిరస్మరణీయ మన్నారు. ఇటీవల కాలంలో పాత్రికేయులకు వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించేందుకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న పాత్రికే యులకు ఉచిత శిక్షణ తరగతులు నిర్వహించడమే కాకుండా కరోనా కష్టకాలంలో ఎందరో పాత్రికేయ కుటుంబాలకు ఆర్థిక సహకారాన్ని అందించారన్నారు. అంతేకాకుండా పాత్రికేయులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండేందుకు ఇటీవల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతి ఒక్కరికి వైద్య పరీక్షలను చేయించారని కల్లోజి సేవలకు ఇది తార్కానమన్నారు. అనంతరం పాత్రికేయుల ఆనందాల మధ్య కల్లోజి శ్రీనివాస్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. జిల్లాలోని పాత్రికేయులు అందరూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. సంపూర్ణ ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని దీవించారు. పలు అనాధాశ్రమాల్లో అన్నదానం నిర్వహించడంతో పాటుగా నిత్యావసర సరుకులు అందజేశారు. జ్యోతి వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేయడంతో పాటు నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికే యులు సీమకుర్తి రామకృష్ణ, మోటమర్రి రామకృష్ణ, చెంగపొంగు సైదులు, అఫ్జల్ పఠాన్, కాకటి బాబు, కెరటం శ్యామ్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు పాల్గొన్నారు.










## అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**

**శామ్, మార్చి20(కెరటం ప్రతినిధి)**

అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల పరిధిలోని నిమ్మలగూడెం గ్రామంలో వర్షానికి నష్టపోయిన పంట పొలాలను పరిశీలించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగు రోజుల నుంచి కురుస్తున్న అకాల వర్షాలతో రైతుల పరిస్థితి దయనీయంగా తయారైందని.ఓవైపు రైతుల పెట్టుబడులు భారీగా పెరిగిపోయాయని ప్రభుత్వాల నుండి సహాయం అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.పొట్టదశలో ఉన్న వరి సహా కోసి ఆరబెట్టిన పంటలు ధ్వంసం అవుతుండడంతో ఆరుగాలం రైతు పడిన శ్రమ వృధా అయిందని,పంట నష్టంపై ప్రభుత్వం నుంచి గానీ,వ్యవసాయ విభాగం నుంచి గానీ ఎటువంటి ప్రకటన రాకపోవడం రైతుల్లో ఆందోళన కలిగిస్తుందన్నారు.గతంలో ఇలాంటి విపత్తుల సమయంలో రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర బృందాలను రప్పించి క్షేత్రస్థాయిలో పంట నష్టం అంచనా వేయించి రైతులకు పరిహారం అందేలా చర్యలు తీసుకునేదన్నారు. ప్రకృతి విపత్తులు,భారీ వర్షాలతో పంటలు కుదేలవుతుంటే వారిని ఆదుకునే పథకం ఏదీ కూడా ప్రభుత్వం వద్ద లేకపోవడం అత్యంత దారుణమన్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టాన్ని అంచనా వేయించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు తుంపురి శివ,ఉప్పర్ల హుస్సేన్,ఉబ్బెన వెంకటరమణ, సాయి, ఆట శ్రీకాంత్, నిరంజన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.